నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

జిల్లా ఆదివాసి కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఇస్లావత్ గోవర్ధన్ నాయక్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లా కేంద్రం పిల్లలమర్రి ఎర్రవల్లి తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇస్లావత్ గోవర్ధన్ నాయక్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ నియామక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా ఇస్లావత్ గోవర్ధన్ నాయక్ మాట్లాడుతూ నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా చైర్మన్ లింగం నాయక్ తదితర రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ఆదివాసి కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గోవర్ధన్ నాయక్ నియమితులు కావడంపై రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ విభాగం కన్వీనర్ పీర్ మొహమ్మద్ సాదిక్, గిరిజన నాయకుడు శేఖర్ నాయక్ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్నికైన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లను గురువారం హైదరా బాదులో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముది రాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్ పాల్గొన్నారు.



పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- భూ నిర్వాసితులకు 98, 69 జీవో అమలు చేయాలి
- పేరుకుపోయిన సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మంత్రి జూపల్లికి వినతిపత్రం



(ఫైల్ ఫోటో)

ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిలో వెనుకబడింది. ముఖ్యంగా శ్రీశైలం భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీ ప్రకారం 98'69 జీవో అమలు చేయాలని అనేకసార్లు గత పాలకులను కలిసినా ప్రయోజనం లేకుండా పోయింది. అందుకే తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏళ్ల తరబడి అమలు కాకుండా నిలిచిపోయిన పనులను ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ.. శ్రీశైలం భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన మీడియాకు తెలిపారు.

నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణమై ఏళ్లు గడుస్తున్న భూనిర్వాసితులకు పరిహారం మాత్రం అందలేదు. భూములు కోల్పోయిన వారి కోసం తీసుకువచ్చిన 98'తో పాటు 69 జీవో అమలుకు నోచుకోలేదు. సర్వం కోల్పోయి ఉమ్మడి జిల్లాకు సాగునీరుతో పాటు విద్యుత్ కాంతులు వేదజల్లేందుకు సహకరించిన బాధితుల ఇంట్లో చీకట్లు అలుముకున్నాయి.పాలకులు భూములు కోల్పోయిన వారిని అక్కున చేర్చుకునే విధంగా చట్టాలను అమలు చేయాలని పలు పార్టీల నాయకులు ప్రజాసంఘాలు కోరుతున్నాయి. శ్రీశైలం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన వారి కోసం ఆనాటి ముఖ్యమంత్రి ఇంటికో ఉద్యోగం, భూమి, ఇంటికి ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. కానీ ఇప్పటి వరకూ నిర్మించలేదు. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో పెబ్బేరు మండల పరిధిలో గుమ్మడం అలంపూర్ నియోజకవర్గ పరిధిలో వేలాది మది నిర్వాసితులయ్యారు.

11 వేల కుటుంబాలు ఈ ప్రాజెక్టు వల్ల నష్టపోయారు. చిన్నంబావి మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన నిర్వాసితులకు ఇప్పటికీ నయా పైసా అందలేదు. అర్హత కలిగిన నిరుద్యోగులు 4000 మందికి పైగా ఉన్నారు. కొంతమంది చనిపోయారు. మరి కొంతమంది అర్హత కోల్పోయారు.డిగ్రీలు, పీజీలు చేసిన కొంతమందికి లస్కర్ ఉద్యోగాలతో సరిపెట్టారు.కృష్ణా పరివాహక ప్రాంతంలో చిన్నంబావి మండలం చిన్నమరూరులో 10 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో నిర్మించారు.నిర్వాణ లోప భూయిష్టంగా ఉండడంతో దొంగలు మోటార్లను



ఎత్తుకెళ్లారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు జరగలేదని తెలిపారు. ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి విచారణ జరగాలి.వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు అందేలా చూడాల్సింది. మియాపురం గూడెం చెల్లెపాడు, వెంకిల్ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి వినియోగంలోకి తేవాలి. వీపనగండ్ల మండలం సింగోటం గోపాల్ దిన్నె రిజర్వాయర్ కాల్వ ద్వారా సాగునీరు అందించాలని గత ప్రభుత్వం మంజూరు చేసింది. కొర్ల కుంట వల్లభాపురం బొల్లారం వీపనగండ్ల, సంగినేనిపల్లి కల్వరాల తదితర గ్రామాల రైతులు భూములు నష్టపోతున్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 4. లక్షలు ఇవ్వాలి. గత అనుభవాలనీ దృష్టిలో పెట్టుకొని నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్వాసితులు కోరారు. వనపర్తి పట్టణ రోడ్డు విస్తరణ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టింది. 650 మంది ఇండ్లు షాపులు,టీ హోటళ్ల యజమానులు నష్టపోయారు. రోడ్ల విస్తరణ శాస్త్రీయంగా చేయలేదు. నిర్వాసితులకు నష్టపోయిన వారికి పరిహారం చెల్లించకుండానే ఇండ్లను కూల్చివేశారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతలను శాస్త్రీయంగా అంచనా కట్టి పారదర్శకంగా పరిహారాన్ని అందించాలన్నారు.

నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



భూ నిర్వాసితులు శ్రీశైలం ప్రాజెక్టుల పరిధిలో అనేకమంది నష్టాలకు గురయ్యారు. వీరితో పాటు జిల్లా ప్రజలు ఇంకా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 జీవో ప్రకారం పరిహారం చెల్లించాలి. ఎకరాకు 40 లక్షల నిధులు అందివ్వాలి. అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. ధరణి సమస్యతో లావుని పట్టాదారులు ప్రభుత్వ భూములు కలిగి ఉన్న వారికి నేటికీ భూ హక్కులు కాలేదు. ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న వారికి భూహక్కు పత్రాలు అందజేసి రైతుబంధు బీమా తో పాటు అనేక సౌకర్యాలను కల్పించాలి. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ వెంటనే ప్రకటించాలి. రైతుబంధును అమలు చేయాలి. విద్యుత్తు రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసి 24 గంటలు ఉచిత విద్యుత్తును అందివ్వాలి. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి. తండాలతోపాటు కొత్తగా ఏర్పాటు అయిన గ్రామపంచాయతీలకు భవనాలు నిర్మించి ఇవ్వాలి. అంతర్గత రోడ్లను వేసి మౌలిక వసతులు కల్పించాలి. ప్రతి దళిత కుటుంబానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలతో పాటు మూడెకరాల సాగు భూమిని అందివ్వాలి.ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. విద్య దళితులు మైనార్టీలు విద్యుత్ కోసం ప్రభుత్వం ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలి. గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా పారదర్శకంగా పరిపాలన కొనసాగించాలి.

ఎండి జబ్బార్ ,వనపర్తి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

2 పార్లమెంటు స్థానాలు గెలుస్తాం

- మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసీ సభ్యులు వంశీ



నవతెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో 10 మంది కాంగ్రెస్ సైనికుల తయారీ చేసేందుకు పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యుసి సభ్యులు వంశీ చందర్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని నిర్మల్ కన్వెన్షన్ సెంటర్లు మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయ కమిటీ సమావేశం యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దేవసేన రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం వంశీ చందర్ రెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి గ్రామ,మండల, నియోజకవర్గ, జిల్లా సోషల్ మీడియా యువజన కాంగ్రెస్ కమిటీల నిర్మాణం చేసి పది రోజుల్లో పూర్తి చేస్తున్నట్లు వారు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను ప్రజలకు వివరించి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు ఈ సైనికులు నిరంతరం పనిచేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో త్వరలో జరిగే ఎన్నికల నాటికి 20,000 మంది కాంగ్రెస్ పార్టీ సైనికులు సిద్ధమై ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారని వారు తెలిపారు.ఇచ్చిన హామీలను 100శతం అమలు చేసే కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు సీట్లు తప్పక గెలుస్తామని భీమా వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మన్నే సతీష్ వివిధ నియోజకవర్గాల నుంచి వచ్చిన యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకానంద సేవ పురస్కార్ -2024కు సంధ్య ముదిరాజ్ ఎంపిక

నవతెలంగాణ- బాలానగర్



జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోనిహేమజీపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ సంధ్య ముదిరాజ్ నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ సంస్థ వివేకానంద సేవ పురస్కార 2024 ను ఎంపిక చేసినట్టు ఫౌండేషన్ చైర్మన్ బత్తుల హేమంత్ తెలిపారు. హైదరాబాద్ హ్యాబిట్స్ లోని తెలంగాణ సారస్వత ఆడిటోరియం లో శుక్రవారం ఉదయం 10 గంటలకు అబిడ్స్ లోని స్వామి వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాష్ ,తెలంగాణ శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ శ్రీ బుగ్గారపు దయానంద్,ప్రముఖ సినీ హీరో మాజీ మంత్రి డాక్టర్ బాబు మోహన్ తదితరులు పాల్గొని ప్రసంగించి అవార్డును ప్రధానం చేయనున్నారని తెలిపారు . డాక్టర్ సంధ్యా ముదిరాజ్ ఐదు సంవత్సరాల వయసులోనే తన తల్లిదండ్రులను ఇద్దరిని కోల్పోయారు పేదరికం నుండి పేదరికంలో ఉండి కూడా చదువుపైనే ఆసక్తిలో డాక్టర్ కావాలని ఉద్దేశంతో బిడిఎస్ ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ఫ్రీ సీట్ తెచ్చుకొని పూర్తి చేశారు. తర్వాత పీజీ ఎండీఎస్ ఓరల్ మెడిసిన్ రేడియాలజీ ఎంఎస్ఆర్ డెంటల్ వైద్య కళాశాలలో పూర్తిచేసి 2021లో తెలంగాణలోని పీజీ ఫలితాల్లో టాప్ 5వ ర్యాంక్ నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నారు. డా. సంధ్య ముదిరాజ్ గారికి ప్రజలకు సేవా చేసే దృక్పథం తన భర్త శివలింగం ముదిరాజ్ గుర్తిం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో డెంటల్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ సంధ్య ముదిరాజ్ సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ఎంపిక చేసినట్టు శ్రీ హేమంత్ బత్తుల ప్రకటనలో తెలిపారు.

అర కిలోమీటర్‌లో పెట్రోల్ పంపు

- నాడు 50-నేడు 110
- పెట్రోల్ పంపులతో బలే ఆదాయం

నవతెలంగాణ- బాలానగర్



జాతీయ రహదారిపై హైదరాబాదు నుండి అలంపూర్ చౌరస్తా వరకు అర కిలోమీటర్ కు ఒక పంపు రహదారిపై ఒక్కొక్క పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసు కుంటున్నారు. రోడ్డు ఇరుపక్కల అటు ఇటు అర కిలోమీటర్ కు ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేయటంతో వాహన దారులు పెట్రోల్ డీజిల్ పోయించుకుంటున్నారు. భారత్ పెట్రోల్ పంపు హెచ్‌పిపంప్. ఇండియన్ గ్యాస్ జియో గ్యాస్ హిందుస్థాన్ పెట్రోలియం పలు పేర్ల పైన పలు రకాల పెట్రోల్ పంపులు రోడ్డు పక్కన ఏర్పాటు చేసుకుంటున్నారు. అదేవిధంగా జాతీయ రహదారికి పల్లెకు వెళ్లే గ్రామాలలో కూడా బీటీ రోడ్లు ఉన్న దగ్గర 9 కిలో మీటర్ల లోపల కూడా పెట్రోల్ పంపులు ఏర్పాటు చేస్తున్నారు .దీంతో వాహన దారులు సులువైన సమయమే కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత దోచుకుంటున్నాయి అనేది తెలియదు .ఒక్కొక్క పెట్రోల్ పంపులో ఒక లీటర్ పై ఐదు రూపాయలు కమిషన్ ఉంటుందని తెలిసింది.వాహనాలు పెరిగిన కొద్దీ పెట్రోల్ పంపులు కూడా పెరుగుతున్నాయి. ఒక లీటర్ పైన కేంద్రం వాటా ఎంత రాష్ట్రం వాటా ఎంత వాహనదారులపై పెట్రోల్ డీజిల్ పై మూత మోహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ పైన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు నాడు 50 రూపాయలు లీటర్ పెట్రోల్ ఉంటే నేడు 110 రూపాయలకు పెరిగింది అయోమయంలో వాహనదారులు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో మాట్కికర్ రాణి బాయి(50), సింగమ్మగూడ గ్రామ పంచాయతీలోని హేమ్లతాండకు చెందిన 7వ వార్డ్ మెంబర్ సభవత్ లక్ష్మీ(62) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనం తరం రాణి బాయి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీను, బండ శ్రీను, శ్రీకాంత్, బుచ్చయ్య, యాదగిరి, బాలాజీ,సర్పంచ్ చాందీ నర్సింహా నాయక్, వాల్యా నార్య గోపాల్, నార్య రఘురాం, శ్రీను, రెడ్యా బాలకోటి, రమేష్, కుమార్, రాజేందర్, రమేష్, గ్రామస్తులు,నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె

- గ్రామీణ బంద్ ఆల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు



నవ తెలంగాణ ... మహబూబ్ నగర్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ మతతత్వ విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులను, కర్షకులను చైతన్యవంతం చేసేందుకు ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ కార్మిక సంఘాలు పిలుపునిచ్చినట్లు నాయకులు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎఫ్టియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ పూలుకోవాలన్నారు.ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు వారు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను జిల్లాలో వేలాది కుటుంబాలకు చేరేలా ప్రచారం చేయాలన్నారు., ఈనెల 26న జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీలు ఆటో ర్యాలీలు, 30 నుంచి ఫిబ్రవరి 5 వరకూ సదస్సులు, సమావేశాలు, జనరల్ బాడీలు విస్తృతంగా జరిపి ప్రజలలో కార్మికులను రైతులను సమీకరించి వివరించాలని తెలిపారు. ఈనెల 28 నుంచి సమ్మె నోటీసులు యాజ మాన్యాల అందించాలని వారు కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పదేళ్లుగా రైతులు కార్మికులు, శ్రామిక మహిళలు ప్రజల సమస్యలను పరిష్కరించడం కుండా మరుగున పరుస్తోందని విమర్శించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్న తీరును వారు వివరించారు. 50 ఏళ్ల గరిష్టానికి నిరుద్యోగం చేరిందాన్ని శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయని, తెలిపారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ ఆటకెక్కిందన్నారు.నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు.సమ్మె హక్కులు కాల రాసిందని, పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని, 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పని పద్ధతులను తీసుకొచ్చి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తుందని వారు వివరించారు. కనీస వేతనం 26,000 ఉండాలని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించరాదని గుర్తుచేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలన్నారు. నూతన ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయాలన్నారు.రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని. రైతు నల్ల చట్టాలను ఉపసంహరిస్తూ ప్రభుత్వం నిర్దిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బీజేపీకీ సతీష్ మాదిగ రాజీనామా

- సోకాస్ నోటీసు ఇవ్వకుండానే సస్పెండ్ చేయడంపై మనస్థాపం
- స్వతంత్ర అభ్యర్థి గానే బరిలోకి దిగుతానంటున్న సతీష్ మాదిగ



నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ కోసం అహర్నిశలు కృషిచేసిన సతీష్ మాదిగ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాష్ట్ర కార్యవర్గానికి రాజీనామా సమర్పించారు. రెండు సంవత్సరాల క్రితం బిజెపిలో చేరిన సతీష్ మాదిగ మంచి పేరు తెచ్చుకున్నారు. బండి సంజయ్ ఈటల రాజేందర్ ప్రోత్సాహ ంతో ఎస్సీ నియోజకవర్గమైన అచ్చంపేట నుండి ఎమ్మెల్యే టికెట్ వచ్చింది. అసెంబ్లీలో అడుగు పెట్టాలన్న బలమైన కోరిక బీజేపీ తీర్చిన సంతోషం కలిగింది. అయితే పోటీలో నిలబడ్డ ఎలక్షన్లలో ఎదురు దెబ్బలు తగిలాయి. రాష్ట్ర నియోజకవర్గ ఇన్‌చార్జి సైతం అధిష్టా నానికి తప్పుడు నివేదికలు ఇచ్చారు. ఎన్నికల ఛాంపియన్ కోసం ఇవ్వాల్సిన నిధులు సైతం ఇవ్వలేదు. ఎన్నికల్లో తన వంతు క్యాడర్ను కాపాడుకుంటూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో బీఫామ్ ఇవ్వడం మొదలు కొని అధికార పార్టీకి అమ్ముడు పోయాడన్న ప్రచారం సైతం నిర్వహించారు. బీజేపీ శ్రేణులు ఎవరు సహకరించకపోవడంతో ఆయనకు స్వల్ప ఓట్లు మాత్రమే పడ్డాయి. బీజేపీ శ్రేణులు సహక రించలేదు. పైగా తప్పుడు సమాచారంతో పార్టీ నుండి బయటికి పంపారు. ముఖ్యంగా పార్టీ నుండి సస్పెన్షన్ చేసే ముందు నిన్ను ఎందుకు సస్పెండ్ చేయరాదో చెప్పాలని సోకాస్ నోటీస్ ఇవ్వాలి. ఇలాంటి విధానాలు ఏవి పాటించకుండానే ఏకపక్షంగా సతీష్ మాదిగను సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు. భావోద్వేగానికి గురైన సతీష్ మాదిగ బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాష్ట్ర కార్యవర్గానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

పార్లమెంటుకు అడ్డుపడుతానని ..

సతీష్ మాదిగ ను సస్పెండ్ చేయకపోతే పార్లమెంటు ఎన్నికల్లో వస్తారని ఉద్దేశంతో కొంతమంది నాయకులు నన్ను సస్పెండ్ చేయించారు. ముఖ్యంగా బంగారు లక్ష్మణ్ కూతురు బంగారు శృతి పార్లమెంటు ఎన్నికల బరిలో నాగర్ కర్నూల్ నుండి టికెట్ ఆశించారు. అయితే ఎస్సీ నియోజకవర్గమైన నాగర్ కర్నూల్ ఈసారి స్థానికులకు ఇవ్వాలని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. స్థానికేతరురాలైన బంగారు శృతి స్థానికుడైన నాకు టిక్కెట్ రాకూడదని కపట ఉద్దేశం తో నన్ను బలవంతంగా పార్టీ నుండి సస్పెండ్ చేయించారు. అయినప్పటికీ వచ్చే ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటాను.

సతీష్ మాదిగ ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు

20న శాస్త్రవేత్తలు, మేధావుల సమావేశం

మహబూబ్ నగర్ : హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 20 న శాస్త్రవేత్తలు మేధావులు సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణమైతున్న విథనాల్ పరిశ్రమలను రద్దు చేయాలని కోరుతూ సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, కె ఏ ఎస్‌పిఎస్ జాతీయ కన్వీనర్ బండారు లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నుంచి అన్ని ప్రాంతాల రైతులు,కార్మికులు, విద్యార్థులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కొరారు.

అవకాశమిచ్చారు.. అభివృద్ధి చేస్తా



మహమ్మదాబాద్ : గ్రామ ప్రజలు ఐదు సంవత్సరాలు అవకాశం ఇచ్చారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని గాదిర్యాల్ గ్రామ సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి అన్నారు. ఈనెల 31 తో సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ముగియ నందున. గురువారం సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి వార్డు సభ్యులను పూలమాల, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తమకు ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవ చేసేందుకు ఎన్నుకున్నారని అన్ని విధాల అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి నిరంతరం తాను, వార్డు సభ్యులు,అధికారులు ప్రభుత్వం సూచించిన విధంగా సేవలు అందించామని, ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా గ్రామ ప్రజలకు అందరికీ సేవ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోట్ల రాములమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి హాజీ,వార్డు సభ్యులు కేహెచ్ వెంకటయ్య, పొగాకు అంజిలయ్య,జి ఆంజిలయ్య, డి లక్ష్మమ్మ,అంజిలమ్మ, కవిత, సత్యమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



హన్వాడ : మండలంలోటీడీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి కాశీం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలను నలుమూలల చాటి చెప్పిన గొప్ప నాయకు డన్నారు. ప్రజలకు పాలన ను దగ్గర తీసుకొచ్చి మండలాలు ఏర్పాటు చేశారన్నారుజ ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మహబూబ్‌నగర్ లోకసభ ఎంపికపై సమావేశం



బాలానగర్ : హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ .ఈ సమావేశంలో మాజీ మంత్రులు లక్ష్మా రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నిరంజన్ రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్‌లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూధనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు,పార్టీ ప్రజాప్రతినిధులు,ముఖ్యనేతలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

వృద్ధ కళాకారులు..
లైవ్ సర్టిఫికెట్ సమర్పించాలి : డీపీఆర్ఓ

వనపర్తి : సాంస్కృతిక శాఖ ద్వారా వృద్ధ కళాకారుల పెన్షన్ పొందుతున్న కళాకారులు జనవరి 31 వ తేది లోపు తమ లైఫ్ సర్టిఫికెట్ (జీవించి ఉన్నట్లు ధృవీకరణ పత్రం) జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి కార్యాలయం లో ఇవ్వాల్సిందిగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి మాసం లో ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ ను కొంత మంది వృద్ధ కళాకారులు మాత్రమే ఇప్పటి వరకు ఇవ్వడం జరిగిందని ఇంకా మిగిలిన వాళ్ళు జనవరి, 31 లోపు అందజేయవలసిందిగా తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ కొరకు వృద్ధ కళాకారులు తమ ఆధార్ కార్డు తీసుకొని నేరుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి వచ్చిన అక్కడే కళాకారుని చూసి జిల్లా పౌర సంబంధాల అధికారి స్వయంగా లైఫ్ సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే ప్రతి నెల పెన్షన్ వారి ఖాతాలో జమచేయడం జరుగుతుంది కాబట్టి సంవత్సరానికి ఒకసారి ఇచ్చే లైఫ్ సర్టిఫికెట్ డీ.పీ.ఆర్. ఓ కార్యాలయం లో ఇవ్వాల్సిందిగా కోరారు.

కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్



పెబ్బేరు : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్‌ను పెబ్బేర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి గురువారం కలిశారు. పెబ్బేరు గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారని, జోగులాంబ గద్వాల్ జిల్లా కు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి సంతోష్ కుమార్‌ని గద్వాల కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు కరుణ శ్రీసాయి తెలిపారు. ఆమెతో పాటు వైస్-చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్,సువర్ణ వెంకట్రాములు,మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, మున్సిపల్ ఏఈ రమేష్ నాయుడు ఉన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి : ఎంపీడీఓ



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిధిలోని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024- 25 పై వివిధ శాఖల సమన్వయంతో గ్రామపంచాయతీల వారీ గా ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభల ద్వారా గ్రామ పంచాయతీలోని వివిధ శాఖల సమన్వయంతో గ్రామానికి సంబంధించిన ప్రణాళికలు , ఆర్థిక అంశాలతో కూడిన అంచనా వ్యయాలతో కూడిన ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు .ఇటి కార్యక్రమంలో తహసీల్దార్ రాజు ,మండల పంచాయతీ అధికారి నర్సిం గరావు , మండల విద్యాధికారి భాస్కర్‌సింగ్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



ఆత్మకూరు : ఆత్మకూరు మండలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గ్రామానికి చెందిన కావలి కమల ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన(రూ.1,50,000) లక్ష యాభై వేల రూపాయల ఎల్ఓసీని వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందజేశారు .ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదంలో చనిపోయిన ..
కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు

మదనాపురం : ప్రమాదంలో చనిపోయిన గ్రామ పంచాయితీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఉపాధ్యక్షులు నిక్సన్ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి గురువారం మదనాపురం మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రామన్ పాడ్ గ్రామానికి చెందిన జీపి కార్మికుడు నాలుగు రోజుల క్రితం విది నిర్వహణలో ఉండగా విద్యుత్ షాక్కు గురైనట్లు తెలిపారు. హైదరబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడని పేర్కొన్నారు. అలాగే కొత్తపల్లి గ్రామానికి చెందిన తిరుపతయ్య, మదనాపురం ప్రభాకర్ ప్రమాదంలో చనిపోయారన్నారు. గ్రామ పంచాయితీ వాటర్ ట్యాంకర్ ప్రమా దంలో పాండు నాయక్ కూడా మృతి చెందాడని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి వారికి ,వారి కుటుంబాలకు ఎలాంటి సహాయం అందలేదని వాపోయారు.వారు లేకపోవడంతో కుటుంబాలు గోస అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి చనిపోయిన వారి కుటుంబాలకు ప్రమాద బీమా పది లక్షలు ఇవ్వాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా కనీస వేతనం కార్మికులకు రూ. 21వేలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. చనిపోయిన వారి వారసులకు ఉద్యోగాలు కల్పించి పీఎఫ్, ఈఎస్ఐ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కొత్తపల్లిలో గ్రామ పంచాయితీ కార్మికుడిగా పని చేస్తూ ఇటీవల చని పోయిన తిరుపతయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, సర్పంచ్ అరుణా రమేష్, పంచాయితీ సెక్రటరీ రవి,జీపీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు తదితరులు ఉన్నారు.



సన్నాహక సమావేశంలో.. నాయకులు



మదనాపురం : హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహణ అధ్యక్షులు కేటీఆర్ అధ్యక్షతన నిర్వహించిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశానికి మదనాపురం మండల జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ నాయకులలో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా మండలంలోని పార్టీ అంశాలపై, నా య కుల పనితీరుపై మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ శ్రావణ్‌కుమార్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, బీఆర్ఎస్ యూత్ మండలఅధ్యక్షులు రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ..
పారదర్శకంగా అమలు చేస్తాం

- రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వీపనగండ్ల : ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తాం అని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని గ్రామాలలో ఆ[illegible]సం పథకం ద్వారా ప్రజలు దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఆన్లైన్లో అధికా రులను నమోదు చేయడం జరుగు తుందన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ ఎంపీటీసీ కవిత తుంకుంట సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో కథలప్ప, తాసిల్దార్ వరలక్ష్మి మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, మండలకి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి ,చక్రా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది నెలల వేతనాలు చెల్లించాలి

- ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి కొండన్న



ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినీ, విద్యార్థులకు వంటలు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులకు గత తొమ్మిది నెలలుగా బకాయిపడిన వేతనాలనూ వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ నారా యణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమా ండ్ చేశారు. ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు.. మక్తల్ మండల తహసీల్దార్ కార్యాల యంలో అధికారులకు వినతి పత్రంతో పాటు స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించాలన్న పిలుపు మేరకు.. ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం మక్తల్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు గత 35 - 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో కట్టు బానిసల్లాగ వెట్టి చాకిరీ చేస్తూ శ్రమదోపిడీకి గురవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోని కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భో జన కార్మికుల శ్రమను దోచుకున్నదని, అక్షయ పాత్రను పెట్టి కార్మికుల ఉపాధిని దెబ్బతీసేందుకు కుట్రలు కూడా చేసిందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక తప్పుడు నిర్ణయాన్ని ఏఐటీ యూసీ తిప్పికొట్టిందని పేర్కొన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 2022 వ సంవత్సరంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవ వేతనం వెయ్యి రూపాయలు నుంచి మూడు వేల రూపాయలకు పెంచుతూ జీఓను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఏఐటీయూసీ పోరాట ఫలితంగా విడుదల చేసిన ఆ జీఓ ని కూడా అమలు చేయకుండానే రోజుకు 33 రూపాయల నెలకు వెయ్యి రూపాయల అతి తక్కువ వేతనంతో కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకున్నదని ఆరోపించారు. గౌరవ వేతనం పేరిట వెయ్యి రూపాయలిచ్చి కార్మికులతో పాటూ చట్టాలను కూడా అగౌరవ పర్చిందని విమర్శించారు. పెరిగిన ధరలకూవిద్యార్థుల ఆహార వడ్డింపులకూ... నడుమ పది సంవత్సరాలు కార్మికులు నలిగిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ఎన్నికలకు ముందు పదివేల రూపాయల గౌరవ వేతనం హామీని ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులైన ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఈఎస్ఐ హెల్త్ కార్డులు గుర్తింపు కార్డులు , ఏకరూప దుస్తులు యూనిఫామ్ , ప్రమాద మరణ బీమా రూ.10 లక్షలూ ,సహజ మరణ బీమా ఐదు లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ మెనూ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు . 55 ఏండ్లు నిండిన మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించడంతో పాటు ఉద్యోగభద్రతను కల్పించాలని, రాజ్యాంగబద్ధ కార్మిక చట్టాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్‌తో పాటు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలకేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గురువారం ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్,రైతు బీమా చెక్కులను అందించి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలలో ఇప్పటికే రెండింటిని అమలు పరుస్తున్నమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మిగతా గ్యారంటీలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి పాటుపడతామని వెల్లడించారు. అనంతరం మదనాపురం సర్పంచ్ రామ్ నారాయణ మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాలను నూతనంగా నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, తహశీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడీఓ నాగేందర్,ఏఓ షేక్ మున్నా,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్,ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ఓటీసీ మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర,నాయకులు వేమన్న, ఖాజా మైనోద్దీన్, రామకృష్ణ, శేఖర్ రెడ్డి, హనుమాన్ రావ్, అక్కల మహదేవన్ గౌడ్, రాజవర్ధన్ రెడ్డి, రవి, చింతకుంట శేఖర్, నాగరాజు, నజీర్, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

పెబ్బేర్ :తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్. టి.రామారావు 28వ వర్ధంతి కార్యక్రమాన్ని పెబ్బేరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకోసం ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమిది నెలలో అధికా రంలోకి ప్రభుత్వాని తీసుకుకొచ్చి చరిత్ర సృష్టించారు ఎన్ని ప్రయోజనాల పథకాలను ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ ప్రజల మనిషిగా మహ నాయకుడి కొనియాడారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సితార వెంక టేష్, గోల్డ్ బలస్వామి, ఎల్లగౌడ్, బాల రాజు, అఖిల్ బి ఆర్ ఎస్ నాయకులు రాజశేఖర్, సంతోస్, మాధవరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలో విశ్వవిఖ్యాతనటసార్వభౌమ పద్మశ్రీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను టిడిపి కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు దిగ్వంత మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటాని టిడిపి గ్రామ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు బత్తుల, వెంకట నరసింహ యాదవ్, పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు . రాజకీయ రంగంలో తోపాటు, సినీ రంగంలో కూడా ఎదు రులేని వ్యక్తిగా మకుటం లేని మహారాజుగా ఏలి నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య టిడిపి మాజీ గ్రామ అధ్యక్షులు చిత్త సత్యం, నాయకులు రామచంద్రయ్య, తెలుగు శీను, తోట విష్ణు, బోయ సత్యం, తోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ : అయిజ పట్టణపరిధిలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలు దిక్కులా చాటిన ఘనత నందమూరి తారక రామారావు 28వ వర్ధంతితెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తెలుగు దేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అనం తరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మహానుభావుడు వర్ధంతిని పురష్క రించుకొని అయిజ పట్టణ ప్రధాన కూ డలీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో మహా నాయు కుడు అగుడుజాడల్లో ప్రజల కోసం పనిచేస్తామని టీడీపీ నాయకులు అన్నారు.


ఆత్మకూరులో..

ఆత్మకూరు : అమరచింత ఆత్మకూరు మండల కేంద్రాలలో గురువారం నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు ఎస్టిడి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ డి అశోక్ రావు, తిరుపతయ్య గౌడ్ ,సురేందర్, లక్ష్మణ్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు. అమరచింత మండల కేంద్రంలో పాత బస్టాండ్ నందుగల ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన అభిమానులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మనోహర్ రా, మండల ఉపాధ్యక్షులు నసీర్ ,గోపాల్ యాదవ్ ,రాము ,నాగరాజు, కురుమన్న ,స్వామి ,తదితరులు పాల్గొన్నారు.


పెబ్బేర్‌లో..


అయిజలో..

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు..





ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన గుమ్మకొండ ఆశీర్వాదం కుమారుడు శివ(24) తన డ్యూటీ నిమిత్తం హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ శివారులో బైకు అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. ప్రస్తుతం శివ పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి 3వేలు, ఊరుకొండ వంగ సంతోష్ రెడ్డి 2వేలు మొత్తం రూ. 5వేల ఆర్థిక సాయాన్నీ శివ తండ్రికి అందజేశారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



అయిజ : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ షహిద బేగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సమాజంలో దినపత్రికలో నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. నవతెలంగాణ దినపత్రిక ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడుతుందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలనలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తాయన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా పత్రికలు యదార్థ ప్రత్యేక కథనాలు రాయాలని సూచించారు. అయిజ పురపాలక సంఘం కార్యాలయంలో రిపోర్టర్ డీఆర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్ ను మునిసిపల్ కమిషనర్ ఎస్ నిత్యానంద్, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ విమోచన్ ఆర్ఐలు దుర్గ సింగ్, మధు,రిపోర్టర్ శ్రీకాంత్ ఆఫీస్ సిబ్బంది , మున్సిపల్ ఆర్ ఐ లక్ష్మన్న, బిల్ కలెక్టర్లు, నరేష్, అంజి, వీరేష్, అశోక్, కాంట్రాక్టర్లు కర్ణాకర్ రాజు పాల్గొన్నారు.

సీఓఈ కళాశాల, ఐదవ తరగతి ప్రవేశాల గడువు పెంపు

బిజినేపల్లి : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించే 38 సీఓఈ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు గురుకుల వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని సీఓఈలో సీటు పొందిన విద్యార్థుల కు రెండు సంవత్సరాల ఇంగ్లీష్ మాధ్యమంలో ఇంటర్ విద్యతో పాటు ఐఐటి, ఎంసెట్, నీటులకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరం లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులని ప్రిన్సిపాల్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు జనవరి 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి నిర్దేశిత వెబ్‌సైట్ **w.w.w tswrei.com in** లేదా **tgcet.egg in** లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఆదివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని ప్రిన్సిపల్ వి.సుమతి తెలియజేశారు.

లైఫ్ సర్టిఫికెట్ 31లోగా సమర్పించాలి

కందనూలు : సాంస్కృతిక శాఖ ద్వారా వృద్ధ కళాకారుల పెన్షన్ పొందుతున్న కళాకారులు జనవరి 31లోపు తమ లైఫ్ సర్టిఫికెట్ (జీవించి ఉన్నట్లు ధృవీకరణ పత్రం) జిల్లా పౌర సంబంధాల అధికారి నాగర్‌కర్నూల్ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి మాసంలో ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్‌ను కొంత మంది వృద్ధ కళాకారులు మాత్రమే ఇప్పటి వరకు ఇచ్చారని, ఇంకా మిగిలిన వాళ్ళు జనవరి 31లోపు ఇవ్వాలని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ కొరకు వృద్ధ కళాకారులు తమ ఆధార్ కార్డు తీసుకొని నేరుగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాల యానికి వచ్చి అక్కడే కళాకారుని చూసి జిల్లా పౌర సంబంధాల అధికారి స్వయంగా లైఫ్ సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే ప్రతి నెల పెన్షన్ వారి ఖాతాలో జమచేయడం జరుగుతుంది. కాబట్టి సంవత్సరానికి ఒకసారి ఇచ్చే లైఫ్ సర్టిఫికెట్ డీపీఆర్ఓ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా కోరారు.

వృద్ధురాలి దారుణ హత్య



కల్వకుర్తి : బంగారు ఆభరణాల కోసం వృద్ధురాలిని కిడ్నప్ చేసి హత్య చేసిన సంఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన నాగమ్మ(70) అనే వృద్ధురాలిని కల్వకుర్తి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఇద్దరు మహిళల సహాయంతో బస్టాండ్ నుంచి తీసుకెళ్లి మన్ననూరు గ్రామ సమీపంలో అతి దారుణంగా హత్య చేసి బంగారు ఆభరణాలు దొంగిలించారు. ఈ సంఘటన ఈ ప్రాంతంలో కలకలం రేపింది. మూడు రోజుల క్రితం కల్వకుర్తి బస్టాండ్ వద్ద అచ్చంపేట బస్సు కోసం ఎదురుచూస్తున్న వృద్ధురాలి వద్దకు ఓ మహిళ వచ్చి ఆటోలో అచ్చంపేట వెళ్దాం రా అంటూ వెంటబెట్టుకుని వెళ్ళింది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. ఆటోలో మన్ననూరు సమీపంలోకి వెళ్ళగానే వృద్ధురాలు వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దొంగిలించి ఆమెను అతికిరాతంగా చంపారు. ముఖం గుర్తించకుండా ముఖంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు కారణమైన వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

బాధిత కుటుంబానికి జడ్పీటీసీ పరామర్శ



అచ్చంపేట : అమ్రాబాద్ మండలం తిర్మలపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకు డు వెంకటేష్ బుధవారం రాత్రి అనారోగ్యంతో చనిపోయారు. విష యం తెలుసుకున్న సిబిం ట్రస్ట్ చైర్ పర్సన్, అమ్రాబాద్ జడ్పీటీసీ సభ్యురా లు డాక్టర్ అనురాధ గురువారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృత దేహానికి నివాళులర్పించారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

- మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్



తిమ్మాజిపేట : ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల అమ్మకా లకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని మండల వ్యవ సాయ అధికారి కమల్ కుమార్ అన్నారు. మండలంలోని ఆవంచ గ్రామంలో ఉన్న జైరాఘవ ట్రేడర్స్ ఆగ్రో రైతు సేవ కేంద్రాలను వ్యవసాయ విస్తరణ అధికా రి సాయిరాంతో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమ్మకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఆయా షాపుల యజమా నులకు పలు సూచనలు సలహాలు చేశారు. పీఓఎస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరగాలని సూచించారు. ప్రతివారం షాపులను తనిఖీ చేస్తామని, ఆయా షాపులలో నిలువ ఉన్న ఎరువుల వివరాలు రికార్డుల లోనూ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఎరువులు, విత్త నాలు, క్రిమిసంహారక మందులు రైతుకు అమ్మితే రశీద్ తప్పనిసరి అన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ అమ్మకాలు జరగాలన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అనిల్ రెడ్డి



ఊరుకొండ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి.. పేద ప్రజలను ఎల్లవేళలా ఆదుకుని ఆపద్బాంధవుడు జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉర్కొండపేట గ్రామానికి చెందిన సుక్కమ్మ కూతురు అంజమ్మ(30), అదేవిధం గా మండల పరిధిలోని జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన బంటు రాములు (50) అనారోగ్యంతో మృతి చెందారు. ఊరుకొండపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షు డు తిరుమణి రవీందర్ గౌడ్, జగబోయిన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ నాయ కుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు జకినాలపల్లి సర్పంచ్ తల సాని అనిల్ రెడ్డి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద అంజమ్మ కుటుంబానికి రూ.5వేలు, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు తిరుమణి రవీందర్ గౌడ్ రూ.5వేలు, మాజీ సర్పంచ్ శీను వెయ్యి రూపాయలు అందజేశారు. బంటు రాములు కుటుంబానికి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో జగబో యిన్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు శేఖరాచారీ, ఉపాధ్యక్షుడు సయ్యద్ హైమద్, గ్రామ కార్యకర్తలు కనుగుల జంగయ్య, చెన్నయ్య, ఆంజనేయులు గౌడ్, నర్శిమ్మ, బాలమైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

నెల్లిగుట్ట సయ్యద్ షావలి ఉత్సవాలు

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని సర్వారెడ్డిపల్లి గేటు సమీపంలో ఉర్సు షరీఫ్ నెల్లిగుట్ట సయ్యద్ షావలి 73వ గంధం ఉత్సవాలు ఈనెల 22, 23తేదీలలో నిర్వహించ నున్నట్లు ట్రస్టు సభ్యులు మహమ్మద్ మన్సూర్ ఖాన్ ఆధ్వర్యంలో గురువారం గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22న సోమవారం గ్రంధోత్సవం, 23న చిరాగులు, 24న ఖత్మే ఖురాన్ నిర్వహిస్తారని, ఈ ఉత్సవాలకు హైదరాబాద్, వంగూరు సర్వారెడ్డిపల్లి నుండి గంధం చేరుతుం దని దర్గా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసి, అన్ని వసతులు ఏర్పాట్లు చేయడం జరిగిందని వారు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సర్వారెడ్డిపల్లి సర్పంచి సరిత



జంగయ్య, తండా సర్పంచి బుజ్జి సూర్యనాయక్ సహకరించినందుకు వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లయ్య, పగిళ్ల సత్యం, అంతయ్య, జగన్, అయుబ్ ఖాన్, గ్రామ పెద్దలు ఉన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం..

- కృష్ణానదిపై మూడు కిలోమీటర్ల పాటు ప్రయాణం
- బోటు ప్రమాదం జరిగి 16 ఏళ్లు పూర్తి
- 2007 నాటు పడవ మునిగి 61 మంది జల సమాధి
- భారీగా తరలివస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు
- కనుల పండుగగా లక్ష్మి నరసింహస్వామి రథోత్సవం

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 16 నుంచి అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాది సంఖ్యలో తరలివస్తారు. ఈ క్షేత్రానికి రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. కృష్ణానదిపై దాదాపుగా మూడు కిలోమీటర్ల పాటు 30నిమిషాలు ప్రయాణం చేసి సింగోటం క్షేత్రానికి చేరుకుంటారు. ఏటాభక్తులు ప్రమాదం అంచున ప్రయాణం చేస్తున్న అధికారులు సరైన ఏర్పాట్లు చేయడం లేదని ఆరోపణలు లేకపోలేదు. కృష్ణానది సింగోటం





జాతరకు వెళ్తూ 2007లో 16 ఏళ్ల క్రితం ఇదే జనవరి నెల 18న నాటు పడవ మునిగి 61మంది జల సమాధి అయన సంగతి తెలిసిందే. దీంతో కొన్నేళ్లపాటు ప్రభుత్వం పడవ ప్రయాణాలను నిషేధిస్తూ ఆకస్మిక ఆంక్షలు విధించింది ఆ తర్వాత ఇప్పటికీ సత్యాన్మయం ప్రయాణ మార్గాలు తెలుగు రాష్ట్రాల పాలకులు చేపట్టలేదని భక్తులు ఆరోపిస్తున్నారు ఈనెల 16న సింగోటం జాతర ప్రారంభ మైంది. వారి ప్రమాదం జరిగి 16ఏళ్లు అయినా వంతెన నిర్మాణం లేకపోవడం కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయటం సదుపాయాల ఊసే లేదు. ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పడిగాల మండలం నెహ్రూ నగర్ నది తీర ప్రాంతం నుంచి సింగోటం జాతరకు ప్రత్యేక వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుంటారు. ఏపీలోని ఆయా జిల్లాల నుంచి దాదాపు 20 నుంచి 30వేల మంది వరకు భక్తులు వస్తుంటారు. కర్నూలు జిల్లా నుంచి వచ్చేవారు దాదాపుగా కృష్ణానదిపై మర బోటు, నాటు పడవల ద్వారా వెళ్తారు. కర్నూల్ నుంచి రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేయాలంటే 200 కిలోమీటర్లు దూరం ఉంటుంది. అదే నది మీదుగా ప్రయాణం చేస్తే కేవలం మూడు కిలోమీటర్ల మాత్రమే ఉంటుంది. సమయం ఆదాతో చార్జీల ఖర్చులు తగ్గుతాయని ప్రయాణికులు అంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా పడిగాల మండలం నెహ్రూ



నగర్ తీర ప్రాంతంలో ఘాటు వద్ద నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లాలంటే మరబోటులే దిక్కు. శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్ ఉంటుంది. దాదాపు 20 నుంచి 30నిమిషాల సమయం పడుతుంది. సిద్దేశ్వరం ఘాటు నుంచి కేవలం 8 నిమిషాల్లో, సంగమేశ్వర ఘాట్ నుంచి 18 నిమిషాల వ్యవధి పడుతుంది. ఎక్కడి వారు అక్కడే ఒక్కొక్క బోటు నాటు పడవలో దాదాపు 70 నుంచి 76మందిని తరలించారు. ఒక్కొక్కరి నుంచి 40 నుంచి 60 రూపాయలు వరకు చార్జీ వసూలు చేసేవారు. నాటు పడవ మునిగీ 61మంది జల సమాధి అయిన ఘటన తర్వాత కొంతకాలానికి మళ్ళీ నాటు పడవలు, మర బోట్ల ద్వారా ప్రజలు నదిని దాటుతూ వస్తున్నారు. ప్రారంభమైన మొదట్లో వేళలో బోటు టెండర్లు ఉండగా ప్రభుత్వం లక్షలలో టెండర్లు వెళ్లాయి. నదిపై ప్రయాణిస్తున్న వారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం భారత్ మాల ప్రయోజన పథకంలో భాగంగా 1300 కోట్లు నంద్యాల 167 కే జాతీయ రహదారి నిర్మాణాన్ని చేపట్ట పోతుంది. ఇందులో భాగంగా నది వంతెనను రూ.650కోట్లతో నిర్మించనున్నది. ఈ క్రమంలో వంతెనసాయంతో బ్రిడ్జితో పాటు బ్యారేజ్ చేపట్టనున్నారు. జాతర సమయంలో నది ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తులు కోరుచున్నారు.

గ్రామ అభివృద్ధికి పకడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలి

- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కుమార్ దీపక్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని 457 గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, కార్యదర్శులు పకడ్బందీగా తయారు చేయా లని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లా డారు. పంచాయతీ రాజ్ శాఖ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల అభి వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిధులు కేటాయిం చడం జరుగు తుందని చెప్పారు. సబ్‌కె యోజన సబ్‌కె వికాలస్ పథకాన్ని అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం 9 థీమ్‌లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పేదరికంలేని, మేరుగైనా జీవనోపాధి కల్పించే గ్రామంగా తీర్చిది ద్దేందుకు ప్రణాళిక చేయాలన్నారు. గ్రామంలో అందరు ఆరోగ్యంగా ఉండేందుకు



అవగాహన కల్పించి తగిన పనులు చేయాలన్నారు. చైల్డ్, ఫ్రెండ్లీ విలేజ్‌గా తయారు చేయాలన్నారు. గ్రామ ప్రజలందరు సరిపడా తాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్లీన్ అండ్ గ్రీన్‌లో భాగంగా పారిశు ధ్య నివారణ, వీధులు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామస్థులకు స్వయం సమృద్ధి, మౌళిక సదుపా యాలు కల్పించడంలో ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాలలో ప్రజలకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రంగాలలో గ్రామాలు అభి వృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక బృందాల ఏర్పాటు చేసి బ్యాంకుల ద్వారా వ్యాపారం, ఉపాధి పొందేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. గ్రామాలలో సీసీ రోడ్లు వేయడమే కాకుండ మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రయత్నాలు చేయాల న్నారు. యువతకు శిక్షణ ఇచ్చి ప్లేస్‌మెంట్ జాబ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకో వాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితం గా పాటించాలని ఆదేశాలు జారి చేశారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే రాజీనామా చేసి వెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్డీఏ పీడీ నర్సింగరావు, జడ్పీ సీఈఓ ఉషారాణి, డీపీఓ కృష్ణ కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల మండలాల డీఎల్పీఓలు, యంపీడీఓలు, యంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా మిగలండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ- కల్వకుర్తి

అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయంలో రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కసిరెడ్డి నారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వాస్పత్రి, లయన్స్ క్లబ్ కల్వకుర్తి, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారికి ఎంతో సహాయం చేసిన వారం అవుతామన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా రక్తం దానం చేయడానికి వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

ఘనంగా కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు..

స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గం లోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ ముఖ్య నాయకులు కసిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో క్యాంపు కార్యాలయం వద్ద చేరుకొని ఆయన చేత కేక్ కట్ చేయించారు. అంతకుముందు క్యాంపు కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డిని పలువురు ముఖ్య



నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతో ఫోటోలు దిగడానికి నాయకులు కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల రమణారెడ్డి, శానవాజ్ ఖాన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్ బాబు, భావనల వెంకటేష్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాసరెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి

నవతెలంగాణ-కందనులు

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా వెలుగొందుతూ ప్రజలకు సేవ చేయాల న్న తపనతో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన మహోన్నత శక్తి తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్ అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన మహనీయులు ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల పెన్నిధి అని తెలిపారు. అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి మహనీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రతి పేదవారికి కూడు గూడు గుడ్డ ఉండాలని దానితో





పాటు అధికారంలోకి రావడంతోనే ప్రతి మహిళకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం వంటి సంస్కరణలు తీసుకు రావటం ఎన్టీఆర్ కి దక్కింది. కార్యక్రమంలో వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య యాదవ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల, మండల అధ్యక్షులు రాము, పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీరామ్, హోటల్ బలరాం, చిట్యాల బాలరాజు, కాగితాల లక్ష్మయ్య, ఎండి దస్తగిరి, కొత్తగొల్ల శంకర్, అబ్బాయిపల్లి బాలయ్య, వేణుగోపాలకృష్ణ నాయుడు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి పట్టణంలో టీడీపీ నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వ్యవసాయం మార్కెట్ యార్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ సమన్వయకర్త యాదిలాల్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వజ్రాలింగం, బ్రహ్మం, తిమ్మయ్య, సతీష్ కుమార్, బాలయ్య, కృష్ణయ్య, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగుగు నీరు తొలగింపు

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం గువ్వలోని పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న పశువుల త్రాగు నీటి హౌస్ 'మురుగునీరు నిల్వ ఆరోగ్యానికి ముప్పు' గ్రామ పంచయతీ కార్యాలయం ముందే ఈ దుస్థితి అనే కథనాన్ని నవ తెలంగాణ పత్రికలో బుధవారం ప్రచూరించగా స్పందించిన జిల్లా, మండల స్థాయి అధికారులు



గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదేశాలు ఇవ్వగా పంచాయతీ కార్యదర్శి, గ్రామ మల్టీపర్పస్ వర్కర్స్ సాయతో గురువారం ఉదయం మరుగున పడిన నీటిని



తొలగించి శుభ్రపరిచారు. అధికారులు స్పందించిన విషయంపై గ్రామస్తులు యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కరించినందుకు నవతెలంగాణ పత్రికకు కొందరు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

నవోదయ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలి



నవతెలంగాణ-బిజినేపల్లి

శనివారం జరగబోయే జవ హర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యంత జాగ్రత్తగా, విజయవంతం గా నిర్వహించాల్సిందిగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్‌రావు సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయాలలో ఆరవ తరగతి ప్రవేశానికి గాను ఈనెల 20వ తేదీన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు సంబంధించి 26 పరీక్ష కేంద్రాల సూపరిండెంట్లు, కేంద్ర పరిశీలనాధి కారుల శిక్షణా శిబిరం గురువారం బిజినేపల్లిలోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడమైనది. ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ శిక్షణ శిబిరంలో నవోదయ ప్రవేశ పరీక్ష ఇన్‌చార్జి వి.భాస్కరాచారి మాట్లాడుతూ నవోదయ పరీక్ష నిర్వహణలో సెంటర్ సూపరింటెండెంట్‌ల, అబ్జర్వర్ల బాధ్యత లను వివరించారు. ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ మాట్లాడుతూ నవోదయ పరీక్ష నిర్వహణలో సంబంధిత అధికారులు అత్యంత బాధ్యతగా ఉండి ప్రతి విషయం లోనూ జాగ్రత్త వహించాల్సిందిగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ కోరారు. ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, వివిధ విద్యాశాఖ అధికారుల సంయుక్త సహకారంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. సంబంధిత పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీ అధికారులను నియమించడం జరిగిందని, వివిధ జిల్లాల ఎస్పీల ఆదేశాలతో తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షల నిర్వహణలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూ డదని పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా అత్యంత జాగ్రత్తగా శ్రద్ధ వహించాలని అన్నారు. అనంతరం వివిధ కేంద్రాల సూపరింటెండెంట్ లకు, అబ్జర్వర్లకు నాన్ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను అందజేశారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



ఊట్కూర్ : టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడిలో పీడీఎఫ్ రైస్ పట్టుబడిన సంఘటన మక్తల్ మండలంలోని సంఘంబండ గ్రామంలో చోటుచేసుకుంది. మక్తల్ ఎస్సై తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మక్తల్ మండలంలోని సంఘం బండ గ్రామంలోనీ కోమటి నవీన్ అనే వ్యక్తి ఇంట్లో 7 ప్యాకెట్ల బ్యాగ్స్ 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమంగా పీడీఎస్ బియ్యాం నిల్వ ఉంచిన వారిపై డీటీ పంచనామా అనంతరం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో (బాలుర) అడ్మీషన్లు ప్రారంభం



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని యాదగిరి రోడ్డులో గల మైనార్టీ జూనియర్ కళాశాల (బాలుర) విభాగంలో 2024 - 25 సంవత్సరానికి గాను అడ్మీషన్లు గురువారం నుంచి ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కళాశాలలో ఎంపీసీ , బైపీసీ గ్రూపులు ఉన్నాయని దరఖాస్తుకు చివరి తేదీ 6 ఫిబ్రవరి ఉందని ఆసక్తి గలవారు అడ్మిషన్ల కోసం ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కళాశాలలో ఉచిత వసతి విద్య మరియు ఇంటర్ తో పాటు ఎంసెట్ మరియు నీట్ బోధిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9866952998 ను సంప్రదించాలని తెలిపారు.

దళిత జర్నలిస్టుకు .. సముచిత స్థానం కల్పించాలి

- ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవీ దళిత జర్నలిస్టులకు ఇవ్వాలి
- డిప్యూటీ సీఎంకు వినతి పత్రం అందజేత



ధరూర్ : దళిత జర్నలిస్టుకు సముచిత స్థానం కల్పించాలని, ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవీ దళిత జర్నలిస్టులకు ఇవ్వాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ప్రగతి భవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం, దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో వివిధ డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ జర్నలిస్టులను విస్మరించారని, మన ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఫిబ్రవరిలో దళిత జర్నలిస్టుల ఫోరం తరఫున, దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆయా శాఖల చైర్మన్లు, ముఖ్య ప్రజా ప్రతినిధులకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆత్మీయ సన్మానం ఉంటుందని అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట ంలో ఉన్న దళిత జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కంచారు. ఈ కార్యక్ర మంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందారు రాజు, జగత్ ప్రకాష్, రత్న కుమార్, రాష్ట్ర నాయకులు పెద్దిగారి స్వామి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు ధనుష్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టి యాదగిరి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్, ఉపాధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు సహకరించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్: ఓటర్ జాబితాలో మార్పులు.. చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎస్ఎస్ఆర్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీలలో ఓటర్ జాబితాపై స్పెషల్ కంపైన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్వోలు అన్ని డీటెయిల్స్ ఇస్తారని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ పార్టీ వాళ్లకు పోలింగ్ స్టేషన్లో వారీగా ఓటర్ల జాబితా, బీఎల్ఓ డీటెయిల్స్, డ్రాఫ్ట్ రోల్, టోటల్ పి ఎస్ ఈ డి ఎస్ ఈ అందజేశారు. ఫారం 9,10, డిలేషన్స్ లిస్ట్ చనిపోయిన వారి జాబితా అందజేశారు. ఫిబ్రవరి 8న తుది ఓటర్ల జాబితా వెలువడుతుందని అన్నారు. ప్రతి బుధవారం పొలిటికల్ పార్టీలతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్ జాబితాలో పేరు, ఫోటో , డబుల్ ఎంట్రీ ఉంటే తొలగిస్తామని అన్నారు. నారాయణపేటలో 200, మక్తల్ లో 400 తొల గింపునకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. నారాయణపేటలో 1268 మక్తల్ లో 1482 ఓట్లను నోటీసులు ఇచ్చి డిలీట్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్ డీ ఓ.రామచందర్, టీడీపీ, బీజేపీ, బీఆర్ ఎస్ , ఎంఐఎం , సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా గట్టు - మాచర్ల రోడ్డు



గట్టు : మండలంలోని చాలా గ్రామాల్లోని రోడ్లు గుంతలమయంగా మారాయి. ఇదే పరిస్థితి గట్టు- మాచర్ల రోడ్డు ఉంది. మండలంలోని ఆయా గ్రామాల్లో చాలా వరకు ఆర్అండ్ బీ ,బీటీ రోడ్లు గుంతలతో దర్శన మిస్తున్నాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. గట్టు మండల కేంద్రం నుంచి మాచర్ల గ్రామం వరకు దాదాపు 6 కిలోమీటర్ల వరకు అధిక మొత్తంలో రోడ్డు మొత్తం గుంతల మయంగా మారి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్య గత కొంతకాలం ఎదురయింది. ఆర్అండ్ బీ రోడ్డుకు మహర్దశ జరగకపోవడంతో మం డలంలోని ఆర్ అండ్ బీ రోడ్లు మొత్తం పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ విష యంపై ఆర్ అండ్ బీ అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు. గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, గట్టు వాసు కోరుతున్నారు .

కరపత్రాల విడుదల

మల్దకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎం సురేష్ ఈ నెల 31వ తేదీన నిర్వహించే నడిగడ్డ టాలెంట్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జీహెచ్ఎం మాట్లాడుతూ మల్దకల్ మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు కేజీ బీవీ స్కూల్స్, గురుకులాలు, ప్రైవేట్ స్కూల్స్ పరీక్షకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫురం అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు జాకీర్, క్రాంతి కుమార్, భాస్కర్, జ్యోతి ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అభివృద్ధికి నిరంతర కృషి

- కలెక్టర్ బీ.ఎం.సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలనీ , జిల్లా అధికారుల సమన్వయం తో పని చేసి జిల్లాను అభివృధి పథంలో ఉండేలా చూడాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అన్నారు. గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్సు హాల్‌లో వివిధ శాఖల జిల్లా అధికారుల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు అందుబాటులో ఉండి పనులు పురోగతి లో ఉండేలా చూడాలన్నారు. ఆయా శాఖల వారిగా జిల్లా అధికారులు వారు శాఖ తరపున చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమ శాఖల పరిధిలోని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అదికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు కోరారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ , అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రార్థనకు ముందే ఉపాధ్యాయులు హాజరుకావాలి
- విద్యాశాఖ డీఈవో అబ్దుల్‌ఘనీ



ఊట్కూర్ : విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ డీఈవో అబ్దుల్‌ఘనీ అన్నారు. గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో మండలంలోని లక్ష్మీ పల్లి , నిడుగుర్తి , పెద్దజట్రం, అవుసలోనిపల్లి , మొగ్దుంపూర్ ప్రభుత్వ పాఠశాలలో అలాగే బిజ్వార్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌ను డీఈఓ సందర్శించారు. తరగతిగదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలల విద్యార్థులతో డీఈవో మాట్లాడారు. అనంతరం విద్యార్థులచే చదివించి, రాయించారు. లక్ష్మీపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల రిజిస్టర్‌ను పరిశీలించి విద్యా ర్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 19 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా వీటిలోనూ 17 మంది విద్యార్థులు హాజరు కావడంతో మిగిలిన ఇద్దరు విద్యార్థులు పాఠశాలకు ఎందుకు రాలేదని ఉపాధ్యాయుడు రవికుమార్‌కు అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ అటెండెన్స్ పరిశీలించారు. నిడుగుర్తి గ్రామ పాఠశాలలో ప్రేయర్‌కు డీఈఓ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రార్థనకు ముందే ఉపాధ్యాయులు ఉండాలని సూచించారు. పాఠశాలకు విద్యార్థుల తక్కువ హాజరయ్యారని ఆరాదీశారు. బిజ్వార్ గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల గణిత పాఠ్యాంశ బోధనను చదివే విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య బోధనాలు చేసే విధానాన్ని పరిశీలించారు . పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులకు సంసిద్ధం చేస్తూ వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చదువు పట్ల ఆసక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు రోజు పాఠశాలకు హాజరయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరుకావాలని సమయపాలన పాటించాలన్నారు. సమయాపాలన పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుల లో ముందుండాలని, ఇందుకు ప్రతి పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనంజయుడు, లక్ష్మారెడ్డి, రవికుమార్ , పాఠశాలల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు

- షీ టీం ఇన్‌చార్జ్ ఏఎస్ఐ శ్రీదేవి



కోస్గి : విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్ పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఇన్‌చార్జ్ ఏఎస్ఐ శ్రీదేవి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నారాయణపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.. విద్యార్థులకు ర్యాగింగ్ అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్లో, కాలేజీలలో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మా యిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లు అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురిచేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఏటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని లక్ష్యాన్ని పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి పేరు తీసుకురావాలని సూచించారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని, ఉన్నత లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని జీవితాలను మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాల్ రాజ్, నాయక్, సమిన ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి

- మక్తల్ ఎస్ఐ -2 ఆచారి



ఊట్కూర్ : విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని మక్తల్ ఎస్సై - 2 ఆచారి అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మక్తల్ మండలం, జక్లేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్ ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు, మహిళల వేధింపులు , లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్ చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు , పౌరుల హక్కులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ - 2 ఆచారి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణతో చదువుకోవాలని, చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదివి నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు. తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు . తోటి విద్యార్థులతో స్నేహ భావంగా మెలగాలని, చిన్నతనం నుంచి ఆటలపై శ్రద్ధ కనబరచాలన్నారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్‌ఫోన్‌లను ఎక్కువగా ఉపయో గిస్తున్నారని , వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగు తున్నాయని, సెల్ ఫోన్ కి దూరంగా ఉండా లన్నారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగి కంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగిం గ్ చేసిన పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచి ం చారు. వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రు లకు, ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపిం చరాదని తల్లిద ండ్రులకు విద్యార్థులు తెలుపా లన్నారు. ఈ కార్య క్రమంలో పోలీస్ కళా బృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మా స్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్యశాఖ మంత్రిని కలిసిన జెడ్పీచైర్‌పర్సన్ సరిత



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 300 పడకల ఆసుపత్రి అసంపూర్తి పనులను పూర్తి చేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహాని సెక్రటేరియట్‌లో తన చాంబర్‌లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత, ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. 300 పడకల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేస్తూ 500 పడకల ఆసుపత్రికి కృషి చేస్తూ, అసంపూర్తి పనులను పూర్తి చేసిన ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రిని కోరారు. నర్సింగ్ కళాశాలకు కావలసిన మౌలిక వసతుల కల్పిస్తూ, మండల కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అదనపు సౌకర్యాలు కల్పించి గ్రామాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి కృషి చేయాలని, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న నడిగడ్డ ప్రాంతా ప్రజలకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రంలోని ఆసుపత్రిలో కుడా ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను కలిసిన ఎమ్మెల్యే



ఊట్కూర్ : హైదరాబాద్‌లో తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులైన మహేష్‌గౌడ్, బల్మూరి వెంకట్‌లను మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకా ంక్షలు తెలి పారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినే షన్‌ల కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.



పరామర్శ..

మక్తల్ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న జగదీష్ హైదరాబాద్‌లోని కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నాడు. ఈ విషయం తెలు సుకున్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆసుపత్రికి చేరుకొని ఆయన్ని పరామర్శించారు. చికిత్స పొందుతున్న జగ దీష్‌కు సంబంధించిన వివరాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసు కున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

అపరిశుభ్రంగా భగీరథ నీరు



ధరూర్ : కేటీదొడ్డి మండల కేంద్రంలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీరు అపరిశుభ్రంగా ఉన్నాయని స్థానికప్రజలు పేర్కొంటున్నారు. గత కొంతకాలంగా ట్యాం కును సిబ్బంది శుభ్రపరచడం లేదని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ నీరు అపరిశుభ్రంగా ఉండటంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి భగీరత నీరు పరిశుభ్రంగా ఉండేవిధంగా సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



నారాయణపేటటౌన్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి మహబూబ్‌నగర్ జిల్లా టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కందెన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ రాములు యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారం చేపట్టి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని అన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం జనతా వస్త్రాలు ఇచ్చి ప్రజలను ఆదుకున్నారని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చిందంటే తెలుగుదేశం పార్టీ హయంలోని వచ్చిందని రాబోయే రోజుల్లో తెలుగుదేశంకు పూర్వవైభవం తీసుకొస్తాం అని అన్నారు. అనంతరం దామరగిద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి ఉపాధ్యక్షుడు వీరన్న గౌడ్ నరసప్ప రాజప్ప మొగులప్ప రంగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- మండల విద్యాధికారి వెంకటయ్య



నర్వ : ప్రభుత్వ బడులలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నర్వ మండల విద్యాధికారి ఎం వెంకటయ్య సూచించారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలిమెట్టు కార్యక్రమం అమలుపై ప్రధానోపాధ్యాయులు మల్లేష్‌ను అడిగి తెలుసుకున్నారు. తరగతి లోపలికి వెళ్లి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి వారి తరగతికి సంబంధించిన అభ్యసన సామర్థ్యాలను సాధించేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట

శుక్రవారం | జనవరి 19, 2024 | www.navatelangana.com

రెగ్యులర్‌గా బస్సులు నడపాలని ఆర్టీసీ డిఎంకి వినతి



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

యన్మన్ బెట్ల వైపు మళ్లిస్తున్న బస్సు సర్వీసులను కొన్నింటిని రెగ్యులర్ గా నడపాలని ఆర్టీసీ డిఎంకి బీఎస్పీ మండల అధ్యక్షుడు పోతుగంటి బాలకృష్ణుడు వినతి అందజేశారు. కొల్లాపూర్ మండలం లో గల సింగోటం లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సందర్భంగా అటువైపు వెళ్లే బస్సు సర్వీసులు అన్ని మా గ్రామమైన యన్మన్ బెట్ల మీదుగా బస్సు సర్వీసులు నడుపు పాలన్నారు. దీంతో విద్యార్థులకు ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

కన్నుల పండుగగా శ్రీలక్ష్మి నరసింహుడి బ్రహ్మోత్సవం

నవ తెలంగాణ-కొల్లాపూర్ రూరల్



నేడు కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో శ్రీ లక్ష్మీనర సింహస్వామి బ్ర హ్మోత్స వాలు గురువారం ప్రారంభ మయ్యాయి. ముఖ్య అతిథి గా రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక, పురా వస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై రథోత్సవంలో పాల్గొన్నారు.



భగవంతు మృతి సీపీఐకి తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ

నవతెలంగాణ- తెలకపల్లి

భగవంతు మృతి సీపీఐకి తీరని లోటని -సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ, రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సూర్య శంకర్ గౌడ్ అన్నారు. గురువారం పెద్దపల్లి గ్రామంలో పెరమళ్ళ భగవంతు మృతదేహాన్ని సందర్శించి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం బాల నరసింహ మాట్లాడుతూ తాలూకా కార్యదర్శిగా ఈ ప్రాంతంలో సీపీఐ పార్టీ బలోపేతానికి భగవంతుడు అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. నిజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో దున్నేవాడికి భూమి కావాలని పేద ప్రజల పక్షాన పోరాడినటువంటి నాగయ్య గౌడు అప్పటి సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు లక్ష్మణాచారితో కలిసి పనిచేశారని గుర్తు చేశారు. పేదలకు భూములు పంచిన ఘనత ఆనాటి కమ్యూనిస్టులకు దక్కిందని ఆయన అన్నారు. ఆయన తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. భగవంతుని మృతి పార్టీకి పేద ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి కమ్యూనిస్టు పార్టీ నాయకులు బుగ్గ స్వామి,రాములు,మల్లేష్, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్
- పాడి రైతులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర సమాఖ్యకు వినతి



నవతెలంగాణ-ఆమనగల్

సాంకేతికంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పాడి రైతుల బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య చైర్ పర్సన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. విజయ డైరీకి చెందిన బిల్లులు నెలల తరబడి చెల్లించక పోవడంతో పశుపోషణపై ఆధార పడి జీవిస్తున్న 25.82 లక్షల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి పశువుల పోషణ, దాణా ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయని గుర్తు చేశారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాడి రైతులకు ప్రోత్సాహకంగా లీటరుకు రూ.5 అదనంగా ఇస్తామని ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అదేవిధంగా గత ప్రభుత్వం 2021లో ప్రకటించిన ప్రోత్సాహకాన్ని ఇప్పటి వరకు ఇయ్యక పోవడంతో పాటు క్రమం తప్పక బిల్లులు చెల్లించక పోవడంతో పాడి రైతులు ప్రయివేటు డెయిరీలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పాడి పశువులకు, పాడి రైతులకు, భీమా సౌకర్యం కల్పించాలని, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం, అవగాహన సదస్సులు, లాభాలను రైతులకు పంచాలని, దీర్ఘ కాలికంగా ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలని, పాడి పరిశ్రమను సాంకేతికంగా అభివృద్ధి చేయాలని కోరుతూ డిప్యూటీ మేనేజర్ మనోజ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జంగారెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, రాష్ట్ర నాయకులు రామకృష్ణా రెడ్డి, ముసిలయ్య, సభ్యులు యాదయ్య, జంగయ్య, జి.యాదయ్య, ప్రశాంత్, లాలు తదితరులు పాల్గొన్నారు.

'గెలుపు ఓటములను సమానంగా చూడాలి'



నవతెలంగాణ-తలకొండపల్లి

యువకులు క్రీడపోటీల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందుతుందని మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఇమ్రాన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగారావుపల్లి ఐపీఎల్ ప్రీమియర్ లీగ్ ముగింపు రోజు విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సురేందర్‌రెడ్డి రూ. 11.011లు, రెండో బహుమతికి మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ ఇమ్రాన్ రూ. 5011లు, ట్రోఫీలకు జలెందర్‌రెడ్డి రూ. 5011లను అందజేశారు. మొదటి విజేతగా రాయల్ చాలెంజర్స్ కెప్టెన్ తిరుపతి టీం, రెండో విజేతగా హైదరాబాద్ కెప్టెన్ ప్రవీణ్‌గౌడ్ టీం గెలుపొందింది. వారికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో సింగల్ విండోచైర్మన్ కేశవరెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య, ఉప సర్పంచ్ మణికంఠ, శ్రీనివాస్ గౌడ్, తిరుపతిగౌడ్, కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, యాదయ్య, శ్యాంసుందర్ రెడ్డి, రమేష్, రాములు, పాల్గొన్నారు.

నీళ్లు ఫుల్.. సాగు నిల్

- చెరువుల్లో నీళ్లు ఫుల్.
- చెరువు నీళ్లతో సాగు లేదు.
- తూములు బిగించిన అధికారులు
- బోరుబావులలో పెరిగిన నీటిమట్టం



నవతెలంగాణ -బాలానగర్

2023 ఖరీఫ్ సీజన్లో వర్షాలు ఆశించినంత పడ్డాయి చెరువుల్లో జల నీటి కలకల అనిపిస్తుంది వాగులలో చెక్ డ్యామ్ లో కూడా జల నీళ్లు కనిపిస్తున్నాయి చెరువుల కింద వ్యవసాయం సాగు చేయరాదని చెరువులో నీళ్ల బయటికి వెళ్లకుండా ఎక్కడికక్కడ గత సంవత్సరమే తూములను బిగించిన అధికారులు చెరువులలో నీరు ఉంటే మూగజీవాల సైతం త్రాగునీటికి కొరత ఉండదని బోరుబావులలో నీటిమట్టం పెరుగుతుందని అధికారులు చెరువు ఆయకట్టు కింద నీళ్ల వదలడం లేదు బాలానగర్ ఉమ్మడి మండలంలో ఐదు పెద్ద తరహా చెరువులు .96 చిన్న తరహా కుంటలు ఉన్నాయి. బాలానగర్. రాజాపూర్ రెండు వాగులలో చెక్ డ్యాముల్లో నీళ్లు పుష్కలంగా ఉండటంతో రైతులు బోరుబావుల కింద రవి సీజన్లో వ్యవసాయ సాగు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయటంతో రైతులు బోరుబావుల కిందనే వ్యవసాయం చేస్తున్నారు. చెరువుల కింద బోర్లు వేసుకొని బోరుబావుల నీటితోనే వరి. మొక్కజొన్న .జొన్న .పత్తి తదితర కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. చెరువుకు దూరంగా ఉన్న పొలాలలో బోరు బావులలో నీరు లేకపోవడంతో రైతులు 700 ఫీట్ల వరకు వేసిన నీరు రాకపోవడంతో రైతులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. పుష్కలంగా పంటలను పండిస్తున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా సమృద్ధిగా ఉన్నట్లు రైతులు తెలిపారు వరికి మొక్క జొన్నలకు మార్కెట్లో ధర కూడా ఆశించినంత ఉన్నట్లు రైతన్నలు తెలిపారు.

బోరుబావులకిందనే సాగు...

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో నాలుగు వేలకు పైగా వ్యవసాయ బోర్లు ఉన్నాయని రైతులు బోరుబావులకిందనే సాగు చేస్తున్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి తెలిపారు చెరువులో మీరు ప్రభుత్వం తీయరాదని గతంలోనే బిగించినట్లు తెలిపారు చెరువులో నీరు నిలువ ఉంటే పశువులు గొర్రెలు ఇతర మూగజీవాల సహితం తాగునీటి కొరత ఉండదని అందుకే తూములు అమర్చినట్లు తెలిపారు కుంటల కింద చెరువుల కింద సాగు చేయొద్ద రాదని గతంలోనే ప్రకటించినట్లు తెలిపారు ఇప్పటికైనా రైతులు బోరుబావుల మీద ఆధారపడి పంటలు పండిస్తున్నట్లు తెలిపారు

మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి.

చమన్‌లాల్ పేపర్ మిల్లు వ్యర్థాలతో
భూగర్భ జలాలు కలుషితం

- మృత్యువాత పడుతున్న పశువులు, మేకలు
- పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-కొత్తూరు

చమన్‌లాల్ పేపర్ మిల్లు నుంచి వెలువడే వ్యర్థాలను తీసుకువచ్చి బహిరంగ ప్రదేశంలోని ప్రభుత్వ భూమిలో విచ్చలవిడిగా డంపింగ్ చేస్తున్నారు. వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితమై పశువులు, మేకలు మృత్యువాత పడుతున్నాయి. పరిశ్రమలలో సైతం పెద్దపెద్ద గుంతలు తీసి పరిశ్రమ నుండి వచ్చే కలుషిత నీరు అందులోకి వదులుతుండడంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. చుట్టుపక్కల బోరు బావులలోని నీరు కలుషితమవుతుండటంతో చర్మవ్యాధులు సైతం వస్తున్నాయి. సదరు పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని తీగపూర్ గ్రామపంచాయతీ సమీపంలో గల చమన్ లాల్ పేపర్ మిల్లు పరిశ్రమ నుండి నిత్యం వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి గ్రామానికి సమీపంలో గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 126/5లో డంపింగ్ చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు కలుషితమై స్థానిక వ్యవసాయదారుల పశువులు, మేకలు మృత్యువాత పడుతున్నాయి. సదరు పరిశ్రమ యజమానులు విచ్చలవిడిగా వ్యర్థాలను బయటికి వదులుతున్న అధికారుల మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. పలుమార్లు చెప్పిన పరిశ్రమ యజమానుల తీరు మారకపోవడం సిగ్గుచేటని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విసిగిపోయిన రైతు ఎల్లారెడ్డి బుధవారం చమన్ లాల్ పేపర్ మిల్ పరిశ్రమ పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జానకికి ఫిర్యాదు చేశాడు.

చెరువు శిఖం భూమిని కాపాడాలంటూ తహసీల్దార్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కబ్జాకు గురైన చెరువు శిఖం భూమిని కాపాడాలంటూ తహసీల్దార్ రవీందర్ దత్తుకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ మాట్లాడుతూ మండల పరిధిలోని తారమతి పేట గ్రామ రెవెన్యూ పరిధిలోని పోల్కమ్మ చెరువు శిఖం భూమిని స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని, ఇట్టి శిఖం భూమిలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు వేశారన్నారు. ఆక్రణకు గురైన శిఖం భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. గతంలో కూడా ఇట్టి భూకబ్జా గురించి ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా అనేక చెరువులు, కుంటలు, శిఖం, బఫర్ జోన్, ఎఫ్‌టిఎల్ పరిధిలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని అన్నారు. ఆక్రమణల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించాలి.

గ్రామ దేవతలను పూజించాలి



- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- చెరుకూరు గ్రామంలో వైభవంగా ఈదమ్మ, మాంధాత, మాతంగి ఉత్సవాలు
- పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన గోలి

నవతెలంగాణ-ఆమనగల్

గ్రామ దేవతలను పూజిస్తే అధ్యాత్మిక వైభవం సిద్ధిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని చెరుకూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా బుధవారం ఈదమ్మ, మాంధాత, మాతంగి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా



రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ హాజరై ఈదమ్మ, మాంధాతలకు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు, పాడి పరిశ్రమలు ప్రతి ఇంట తులతూగాలని ఆయన అమ్మవారిని వేడుకున్నారు. అంతకు ముందు ఉత్సవాల నిర్వాహకులు పట్టు వస్త్రాలు సమర్పించేందుకు గ్రామానికి విచ్చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డిన పూల మాలలు శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొనడంతో ప్రతి ఇంట పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

యువకులు క్రీడల్లో రాణించాలి





- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బుధవారం వీపీఎల్ 10 ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే క్రీడ పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. క్రీడకారుల్లో ఉన్న నైపుణ్యానాన్ని వెలికితీసేందుకు ఇటువంటి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ అజీజ్, ఆర్గనైజర్ అబ్బాస్, జిల్లా కోఆప్షన్ బుజ్జు బర్ రెహమాన్, పిఎస్ఎస్ వైస్ చైర్మన్ కున రవి, ఎంపీటీసీ అంబాజి, ప్రకాష్, శ్రీనివాస్, విష్ణువర్ధన్ యాదవ్, వానరసి వెంకటేష్, సాయికుమార్, అవినాష్, గోపాల్ కృష్ణ, కయ్యుమ్, వార్డు సభ్యులు విజయ్ కుమార్, శ్రీరామ్, యాదయ్య, పెంటయ్య గౌడ్, నాయకులు, అరిఫ్, సుధాకర్, రాఘవేందర్, విజయ్, శేఖర్, శ్రీను, రషీద్, శ్రీశైలం, రాము, లింగం, కృష్ణ, సుల్తాన్ క్రీడాకారులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.